చరిత్ర, సంస్కృతిలో లీనమైన తెలంగాణ సామాజిక, సాంస్కృతిక అంశాలు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ (TSPSC) గ్రూప్స్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు చదవాల్సిన అతి ముఖ్యమైన అంశాలలో ఒకటి. యుగయుగాలుగా ప్రతిధ్వనిస్తూనే ఉన్న ప్రముఖ కవులపై ప్రత్యేక దృష్టి సారించి, తెలంగాణ చైతన్యవంతమైన సామాజిక-సాంస్కృతిక గురించి ఇక్కడ చదవండి. ఈ కథనంలో మేము తెలంగాణలో అత్యంత ప్రసిద్ధ కవులు గురించి వివరించాము.

## తెలంగాణ సామాజిక-సాంస్కృతిక గతిశీలతను అర్థం చేసుకోవడం:

తెలంగాణ సామాజిక, సాంస్కృతిక ముఖచిత్రం భిన్న వర్గాలు, భాషలు, సంప్రదాయాల దారాలతో అల్లుకున్న మొజాయిక్. వివిధ ప్రభావాల సంగమం ద్వారా గుర్తించబడిన ప్రాంతం యొక్క చరిత్ర దాని ప్రత్యేక గుర్తింపును రూపొందించింది.

### తెలుగు సాహిత్యం, కవితా సంప్రదాయాలు:

తెలంగాణ సాంస్కృతిక వారసత్వంలో తెలుగు సాహిత్యానికి సముచిత స్థానం ఉంది. గేయ సౌందర్యంతో, లోతైన ఇతివృత్తాలతో దాని కవిత్వం తరతరాల హృదయాలను కొల్లగొట్టింది. తెలంగాణ సాహిత్య చరిత్రలో చెరగని ముద్ర వేసిన ప్రముఖ తెలుగు కవుల రచనలను TSPSC గ్రూప్స్ కోసం ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు తెలుసుకోవాలి.




Adda247 APP

## Famous poets of Telangana | తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కవులు

కాళోజీ నారాయణరావు:



- "తెలంగాణ కేసరి" (తెలంగాణ సింహం) గా ప్రసిద్ధి చెందిన కాళోజీ నారాయణరావు గొప్ప కవి, స్వాతంత్ర్య సమరయోధుడు మరియు ఉద్యమకారుడు.
- ఆయన కవిత్వం తెలంగాణ సంస్కృతి, పోరాటాలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తుంది. అతని పద్యాలు తరచుగా సామాజిక న్యాయం, సమానత్వం మరియు ప్రతిఘటన స్ఫూర్తితో ప్రతిధ్వనిస్తాయి.
- తెలంగాణ సామాజిక-రాజకీయ ఫాబ్రిక్‌పై అంతర్దృష్టిని పొందడానికి "నా గొడవ," "నా దేశం నా ప్రజలు" మరియు "తెలంగాణ ఉద్యమ చరిత్ర" వంటి ప్రముఖ రచనలను ఆశించేవారు అన్వేషించవచ్చు.
- కాళోజి నారాయణరావు నినాదాలు: 'అక్షరం రూపం దాల్చిన సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక'
    - 'అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదంటు -సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా'

దాశరథి కృష్ణమాచార్యులు:



- ప్రముఖ కవి మరియు సాహితీవేత్త దాశరథి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం గట్టి వాది.
- అతని కవిత్వం దాని విప్లవాత్మక ఉత్సాహం, ఉద్వేగభరితమైన చిత్రాలు మరియు లోతైన భావోద్వేగ ప్రతిధ్వని ద్వారా వర్గీకరించబడింది. సామాజిక న్యాయం, మానవతావాదం, తెలంగాణ గుర్తింపు ఇతివృత్తాలు ఆయన రచనల్లో విస్తరించాయి.
- రాష్ట్ర సాధన కోసం తెలంగాణ పోరాటంలోని తత్వాన్ని అర్థం చేసుకోవడానికి ఆకాంక్షకులు అతని ప్రశంసలు పొందిన "పోరు," "నలుపు," మరియు "కళా రేఖలు" వంటి రచనలను పరిశోధించవచ్చు.
- దాశరథిరచనలు : అగ్నిధార, రుద్రవీణ
- 'తిమిరంతో సమరం' రచనకు దాశరథి కృష్ణమాచార్యులకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది
- నా తెలంగాణ కోటి రతనాల వీణ; అని సగర్వంగా ప్రకటించారు, ఇది నేటికీ ఉద్యమస్ఫూర్తిని రగిలిస్తూనే ఉంటుంది.

సుద్దాల హనుమంతు



- పందొమ్మిదవ శతాబ్దపు మధ్యకాలంలో పేరొందిన రచయితలలో సుద్దాల హనుమంతు ఒకరు. సుద్దాల హనుమంతు ప్రజాకవి
- హనుమంతు రచనలు మొత్తం వెట్టిచాకిరి, భూస్వాములు, స్వేచ్ఛ, సమానత్వం, కమ్యూనిజం కి సంబంధించినవి
- 'మా భూమి' సినిమాలో 'పల్లెటూరి పిల్లగాడా' పాట ఎక్కువగా ప్రాచుర్యం పొందింది.

వట్టికోట ఆళ్వారుస్వామి



- వట్టికోట ఆళ్వారుస్వామి ని తెలంగాణ వైతాళికుడు అని కూడా పిలుస్తారు.
- ఆళ్వారుస్వామి రచనలు: గోల్కొండ, మీర్జాన్, ఆంధ్రకేసరి, గుమస్తా, స్రవంతి
- జైలు లోపల (జైలు జీవితం కథల సంపుటిగా) వెలువడింది.
- ప్రజల మనిషి (నవల తెలంగాణ ప్రజల జీవిత నేపథ్యం)
- గంగు (నవల 1940-45 మధ్య రాజకీయ సాంఘిక ప్రజా ఉద్యమాల చిత్రీకరణ)
- వట్టికోట ధర్మరాజు అను కలం పేరుతో కూడా కొన్ని రచనలు చేశారు. కాళోజి నా గొడవ స్ఫూర్తితో రామప్ప రభస రచించారు. ఊరూరా తిరిగి రచనలు, కవిత్వము సేకరించేవాడు

సినారె



- పూర్తి పేరు సింగిరెడ్డి నారాయణరెడ్డి (డాక్టర్ సి.నారాయణరెడ్డి)
- తెలుగు కవి సాహితీవేత్త అయిన నారాయణ రెడ్డి సినారె గా ప్రసిద్ధి చెందాడు
- సినారె రచనలు: తొలి రచన నవ్వని పువ్వు (1953), కర్పూర వసంతరాయలు, నాగార్జునసాగరం, మధ్యతరగతి, దహాసం (ఋతుచక్రం దీనికి సాహిత్య అవార్డు లభించింది), విశ్వంభర (జ్ఞానపీఠ అవార్డు 1988 లో లభించింది)
- సి. నారాయణ రెడ్డి 1962 లో గులేబకావళి కథ లోని పాటద్వారా సినిమా రంగం లోకి అడుగు పెట్టారు. నన్ను దోచుకుందువటే వెన్నెల దొరసానీ అనే పాటతో పేరుపొందారు.

నందిని సిద్ధారెడ్డి



- నందిని సిధారెడ్డి తెలంగాణ రాష్ట్రానికి చెందిన రచయిత, పాటల రచయిత, సామాజిక ఉద్యమకారుడు. 2017 మే 2 నుండి 2020 మే వరకు తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్ గా పనిచేశాడు.
- నందిని సిద్ధారెడ్డి రాసిన పాటలు
  - పోరు తెలంగాణ సినిమా లో ని 'నాగేటి సాలల్లో న తెలంగాణ నా తెలంగాణ'
  - జై బోలో తెలంగాణ లో ఒక పువ్వు ఒక నవ్వు ఉయ్యాలలూగేనా.. ఒక నువ్వు ఒక నేను ఊహల్లో తేలేమా
- నందిని సిద్ధారెడ్డి నిర్వహించిన పదవులు : మంజీరా రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు
  - తెలంగాణ రచయితల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు
- రచనలు: భూమిస్వప్నం, ఆధునిక తెలుగుకవిత్వం - వాస్తవికత - అధివాస్తవికత (సిద్ధాంతగ్రంథం), దివిటీ, ప్రాణహిత, నాగేటి చాళ్లల్ల (పాటలు), చిత్రకన్ను (కథా సంపుటి)

అందెశ్రీ



- ప్రజాకవి, ప్రకృతి కవిగా సుప్రసిద్ధులైన డా. అందెశ్రీ  ఈయన అసలు పేరు అందె ఎల్లయ్య
- తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతం రచించారు.
- అందెశ్రీ రచనలు :
    - పల్లెనీకు వందనములమ్మో
    - మాయమై పోతున్నడమ్మో మాయమై పోతున్నాడమ్మా మనిషన్నవాడు

గోరటి వెంకన్న



- గోరటి వెంకన్న ప్రముఖ ప్రజాకవి, గాయకుడు
- 2016లో తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా కాళోజీ సాహిత్య పురస్కారం, వల్లంకి తాళం పుస్తకానికి 2021లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్నాడు
- గోరటి వెంకన్న రాసిన పాటలు
    - జై భోలో జై భోలో అమరవీరులకు జై భోలో
    - 'పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల' అనే పాట ఎక్కువగా ప్రాచుర్యం పొందినది.

గద్దర్



- గద్దర్ గా అందరికీ సుపరిచితమైన ఈయన అసలు పేరు గుమ్మడి విఠల్ రావు
- 1971 లో బి.నరసింగరావు ప్రోత్సాహంతో మొదటి పాట "ఆపర రిక్షా" రాశాడు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది.
- మాభూమి సినిమాలో సాయుధ పోరాట యోధుడు యాదగిరి పాత్రలో నటించి యాదగిరి పాడిన బండెనక బండి కట్టి అనే పాటను ఆయనే పాడి, ఆడాడు.
- 'అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా' అనే పాట బహుల ప్రజాదరణ పొందింది.
- "నీ పాదం మీద పుట్టు మచ్చ నై చెల్లెమ్మ" అనే పాటకు ఉత్తమ గీతంగా నంది అవార్డు వచ్చింది
- గద్దర్ రాసిన పాటలు:
    - అమ్మ తెలంగాణమా
    - మల్లెతీగ కు పందిరి వోలె
    - పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గనామా పోరు తెలంగాణమా

